క్రీడాకారులతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

- మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

హన్వాడ, సెప్టెంబర్ 28 : భవిష్యత్తు బాగుండాలంటే చదువుతోనే సాధ్యమని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం హన్వాడ మండలంలోని రామన్నపల్లి, నాగంబాయితండా లో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, రూ.41లక్షలతో నిర్మించిన పాఠశాల అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించా రు. షేక్‌పల్లిలో రూ.20లక్షలతో నిర్మించనున్న హెల్త్ సెంటర్‌కు భూమిపూజ చేశారు. మాదారం, వేపూర్ గ్రామాల్లో లబ్ధిదారులకు సబ్సిడీ సిలిండర్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలంతా కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి పాటుప డాలని కోరారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్టానాయక్, మాజీ ఎంపీపీ బాలరాజు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై చిర్రుబుర్రు..

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాగా, ఎమ్మెల్యే స్పీచ్ అవుతుండగానే క్రీడా పోటీలు నిర్వహించడం, దీనికి తోడు మాట్లాడే మైక్ సౌండ్ సరిగా రాకపోవడంతో అక్కడున్న పీఈటీ, ఉపాధ్యాయులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిన అక్కడి నుంచి వెళ్లి పోయారు.

మీర్ మహబూబ్‌అలీ స్మారక స్తూపానికి శంకుస్థాపన..

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 28 : జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాలశాఖ అతిథిగృహం ఆవరణలో మీర్ మహబూబ్ అలీ స్మారక స్తూపం, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్‌అలీ, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మహబూబ్ అలీ సొసైటీ చైర్మన్ రహీం తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంసాపత్రాలు..

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో ఉత్తమ సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు శనివారం స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. పీపీ కిట్లు, సబ్బులు అందించారు.

గుర్రం జాషువా జయంతి

హన్వాడ, సెప్టెంబర్ 28 : నవయుగ కవి చక్రవర్తి పద్మ భూషన్ గుర్రం జాషువా జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలో బుద్ధ ఆరామ నిర్మాణ కమిటీ అధ్వర్యంలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, నాయకులు వెంకటయ్య, నాగన్న, జంబులయ్య, రాంచంద్రయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మత్తును నిర్మూలిద్దాం

- విద్యాసంస్థలో వెంటనే కమిటీలు ఏర్పాటు చేయాలి
- ఈ 30వ తేదీ నుంచి మండల స్థాయి ప్రజావాణి
- కలెక్టర్ విజ యేందిర బోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 28 : జిల్లా వ్యాప్తంగా కళాశాలలు, పాఠశాలల్లో మత్తు పదార్థాల వ్యతిరేక కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని కలెక్టర్ విజయేందిరబోయి సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మత్తు పదార్థాల నిర్మూలన జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అధికారులకు సూచించారు. వచ్చే నెల 3వ తేదీ నుంచి అన్ని కళా శాలలు, విద్యాసంస్థల్లో వర్క్‌షాపు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. అక్టోబర్ 17న పాలమూరు యూనివర్సిటీలో, 24న నర్సిం గ్ కళా శాలలో కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, అదనపు ఎస్పీ రాములు, ఆర్డీవో నవీన్, డీఈవో రవీందర్ ఉన్నారు.

మండల స్థాయిలో ప్రజావాణి..

ఈనెల 30వ తేదీ నుంచి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం చేపడు తున్నట్లు కలెక్టర్ విజ యేందిర బోయితెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధికారుల పక్కం దీ నిర్వహించాలని సూచించారు. ఇకపై ప్రతి సోమవారం సంబం ధిత మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రజావాణి కార్యక్రమం మండల తాసీల్దారు, ఎంపీడీవోల పర్య వేక్ష ణలో కొనసాగు తుందన్నారు. ఎంపీడీవో కార్యాలయాలు లేని కొకుంట్ల, మహమ్మదాబాద్, మూసాపేట మండలాల్లో మాత్రం తాసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహిస్తారని పేర్కొన్నారు.

నిబంధనల ప్రకారం నష్టపరిహారం..

ప్రభుత్వ నిబం ధనల ప్రకారం నష్టపరిహారం చెల్లింపులు చేయాలని కలెక్టర్ సూచించారు. శనివారం రాత్రి కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో జిల్లా అధికారులతో సమా వేశం నిర్వహించారు. భారీ వర్షాలు, వరదల కారణంగా ఆయా శాఖల వారిగా జరిగిన నష్టం వివరాలు అంచనా తదితర అంశాలపై సమీ క్షించారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం

జడ్చర్ల కోర్టు ఆవరణను శుభ్రం చేస్తున్న జడ్జిలు, న్యాయవాదులు

జడ్చర్ల, సెప్టెంబర్ 28 : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి లక్ష్మి, అదనపు కోర్టు న్యాయమూర్తి ముద్దాసిర్ అన్నారు. జడ్చర్ల కోర్టు ఆవరణలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కోర్టు ఆవర ణను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి లక్ష్మి మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించా రు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వభావ స్వచ్ఛత-సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెపారు. కార్యక్రమంలో బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య, ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి, న్యా యవాదులు రాములు, విశ్వేశ్వర్, కోర్టు సిబ్బంది దే వ, లింగం, మహేశ్, కైకేయి, శివకుమార్ ఉన్నారు.

స్వచ్ఛతకు పాటుపడాలి..

మూసాపేట(అ డ్డాకుల), సెప్టెంబర్ 28 : ప్రతిఒక్కరూ స్వచ్ఛతకు పాటుపడాలని ఎన్‌హె ఫ్‌ఐ పీడీ హిమాన్షుగుప్తా సూచించారు. అడ్డాకులలో శనివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ ఇంజినీర్ శృతి, ప్రాజెక్టు మేనేజర్ దీపా మాదియా, ప్రతినిధులు సంతో ష్‌కుమార్, సతీశ్‌కుమార్, తేజస్వ రూ, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల : మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

లోక్ అదాలత్‌లో 11,037 కేసులు పరిష్కారం

డీడీని కక్షిదారులకు అందజేస్తున్న జిల్లా జడ్జి పాపిరెడ్డి

మహ బూబ్‌నగర్, సెప్టెంబర్ 28 : జా తీయ లోక్ అదాలత్‌లో 11,037 కేసులు పరిష్కారం అయినట్లు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి తెలిపారు. శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మహ బూబ్‌నగర్ జిల్లా కోర్టులో లోక్ అదాలత్ నిర్వ హించారు. మహబూబ్‌నగర్ కోర్టులో 4 బెంచీలను, జడ్చర్ల కోర్టులో 2 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనపు జిల్లా జడ్జి కోర్టులో మోటర్ వెహికిల్ యాక్సిడెంట్ కేసును నష్ట పరి హారం కోసం కక్షిదారులు దాఖలు చేశారు. నష్ట పరి హారం రూ.30లక్షలు జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి సంబం ధించిన స్టాండింగ్ కౌన్సిల్ జగన్నా థ్‌రెడ్డి రూ.17లక్షల 50వేలకు సంబంధించిన డీడీని కక్షిదారులకు జిల్లా జడ్జి పాపి రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. సివిల్ కేసులో అన్నాచెల్లెళ్ల భూమికి సంబంధించిన భాగ పరిష్కారం కేసును పరిష్కరించారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయ మూర్తి కళ్యాణ్ చక్రవర్తి, మూడో అదనపు జిల్లా జడ్జి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం

నారాయణపేట, సెప్టెంబర్ 28 : రాజీమార్గమే రాజమార్గమని, రాజీ మార్గంతో ఎలాంటి కేసులైన పరిష్కరించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌లో వివిధ కేసులను రాజీ మార్గ ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 6002 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించడం జరిగిందన్నారు. కేసుల పరిష్కారం ద్వారా రూ. 9,78,650 ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందన్నారు. చిన్న చిన్న కేసులను క్షమించి రాజీ కావడం వలన ఎంతో సుఖంగా సంతోషంగా ఉండవచ్చన్నారు. న్యాయమూర్తులు రాజీ అయిన వ్యక్తులకు మొక్కను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జిమహ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జాకియా సుల్తానా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేశ్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

రేబిస్‌ను నిర్మూలించాలి

నారాయ ణపేట టౌన్, సెప్టెంబర్ 28: రేబిస్ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి ఈశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(గ్రౌండ్)లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేబిఎస్ వ్యాధి ఎందుకు వస్తుంది, పెంపుడు జంతువులు కరిచినప్పుడు తీసుకోవాల్సినన జాగ్రత్తలపై వివరించారు. పెంపుడు జంతువులైన కుక్కలు, పిలుల్లకు ప్రతిఏడాది రేబీఎస్ వ్యాధి నిరో ధక టీకాలు వేయించాలన్నారు. గబ్బిలాలు, కోతులు, నక్కలు, ఊరకుక్కలు, క్రూర జంతువులకు దూరంగా ఉండాలన్నారు. వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు, రేబిఎస్ వ్యాధి నిరో ధక టీకాలు వేయాలని తెలిపారు. అనంతరం పశువైద్య శాలలో పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి అనిరుధ్ ఆచార్యతోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

మహబూ బ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 28 : భగత్ సింగ్ సింగ్ స్ఫూర్తితో ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఎం నాయకులు గోపాల్, కురు మూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వే నివా ళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు చంద్రకాంత్, వేణుగోపాల్, వర్ధన్న, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం..

మహ్మదాబాద్, సెప్టెంబర్ 28 : భగ త్‌సింగ్ యువజన సంఘం అధ్యక్షుడు నడిమింటి యాదగిరి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. రెడ్‌క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్సై శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వేడుకలను నిర్వ హించారు.

అల్లీపూర్‌లో..

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), సెప్టెంబర్ 28 : చిన్నచింతకుంట మండలంలోని అల్లీపూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో భగత్‌సింగ్ యువజన సంఘం ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేసి, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, క్రీడా సామగ్రి పంపిణీ చేశారు.

ఊట్కూరు మండలంలో..

ఊట్కూర్, సెప్టెంబర్ 28 : మండలంలోని బిజ్వారంలో భగత్‌సింగ్ జయంతిని ఘనంగా ని ర్వహించారు. పీవైఎల్, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సలీం, బాలకిషన్‌గౌడ్, గోవర్ధన్ రెడ్డి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ అర్బన్ భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

మక్తల్‌లో..

మక్తల్, సెప్టెంబర్ 28 : అంబేద్కర్ యువజన సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్, పృథ్వీరాజ్, నారాయణ, అంజయ్య, రవి కుమార్, అజయ్ పాల్గొన్నారు.

మాగనూరులో..

మాగనూరు, సెప్టెంబర్ 28 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వ హించారు.

ప్రాణదాతలు కావాలి..

నారాయణపేట, సెప్టెంబర్ 28: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఎస్సై వెంక ట్రెడ్డి సూచించారు. శనివారం భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని మున్సిపల్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లా డారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరక్క చాలామంది ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు జరుగు తు టాయని, అర్హులైన వారు ఎలాంటి అపోహలకు తావులేకుండా రక్తదానం చేయాలని కోరారు. అంతకుముందు సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాములుడ్డి, కార్యదర్శి బాల్‌రాం, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహ్మద్ అలీ పాల్గొన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, సెప్టెంబర్ 28: ధన్వాడ యువత ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. క్యాక్రమంలో యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నారాయణపేట : రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్సై

మక్తల్ : భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

మాగనూరు : భగత్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

చురుకైన పాత్ర పోషించాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 28: అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌషికా హారం అందజేయడంలో టీచర్లు చురు క్గై పాత్ర పోషించాలని కలెక్టర్ సిక్తాప ట్నాయక్ అన్నారు. శనివారం ఓ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పర్ణికా రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వళన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 1నుంచి 30 వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. శ్యామ్ అండ్ మామ్ పిల్లల కోసం సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, ప్రతి బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మిల్లెట్స్ వినియోగంపై శ్రద్ధ చూపాలన్నారు. ఎమ్మెల్యే పర్ణికారెడ్డి మాట్లాడుతూ గర్భిణులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, పోషకా హారం తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మిల్లెట్స్ తినాలని, పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన ఆహార పదార్థాల ప్రదర్శన తిలకించారు. మహిళలకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, డీడ బ్ల్యూవో జయ, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివరెడ్డి, కౌన్సిలర్ సలీం, కిశోర బాలికలు పాల్గొన్నారు.

గుండెను కాపాడుకోవాలి..

నారాయణపేట టౌన్, సెప్టెంబర్ 28: ప్రతిఒక్కరూ గుండె ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. శనివారం ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని అశోక్‌నగర్ యూపీహెచ్‌సీలో హృదయ సంబంధ వ్యాధులపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లా డారు. గుండె సంబంధిత వ్యాధులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. ప్రతిఆరోగ్య కార్యకర్త తమ ఆరోగ్యాన్ని రక్షిం చుకోవాలని, సిబ్బంది డయా బెటిస్, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం యూపీహె చ్‌సీని పరి శీలించి రోగులకు అందు తున్న సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో వైద్యా ధికారి నర్సిం హులు సాగరి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో సివిల్ సర్వీసెస్ ఫౌండేషన్ కోర్సు

మహబూ బ్‌నగర్ విద్యావిభాగం, సెప్టెంబర్ 28 : జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళా శాలలో సివిల్ సర్వీసెస్ ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డితెలిపారు. శనివారం ఎన్టీఆర్ డిగ్రీ కళా శాలలో ఎన్ఎస్ యూఐ ముకుంద రమేశ్ ఆధ్వర్యంలో చేపట్టిన బతుకమ్మ సంబరాలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, నారాయ ణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డిముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, అధ్యాపక బృందం ఎమ్మెల్యేను సన్మానించారు. కళా శాలలో సివిల్ సర్వీసెస్ ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి అనుమతి వచ్చిందని తెలిపారు. ఈ కోర్సులో భాగంగా మొత్తం 75 గంటల శిక్షణ విద్యార్థినులకు అందిస్తారన్నారు. అనంతరం కళా శాలలో 20 అదనపు తరగతి గదులు అవసరం ఉందన్నారు. అదనపు తరగతి గదుల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే యెన్నం సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్ గౌడ్, కళా శాల వైస్ ప్రిన్సిపాల్ అమీనాముంతాజ్ జహాన్, సుధాకర్‌రెడ్డి, కేశవర్ధన్, వాసంతి, మద్దిలేటి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి

మహ బూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 28 : వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా ఉపాధి అవక శాలు పొందవచ్చని డీవైఎఫ్‌వో శ్రీనివాస్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా నిరు ద్యోగ యువత ఏడు, పది తరగతులు పాసైనవారు బ్యూటీ షియన్, ఫ్యాషన్ డిజైనింగ్, జర్దోసి, మగ్గం, ఎలక్ట్రి షియన్, మొబైల్ సర్వీసింగ్, రిఫ్రిజిరేటర్, ఎయిర్ కండిషన్ వంటి కోర్సులకు 3నెలల శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ అనంతరం హైదరాబాద్ సెట్వీన్ సంస్థ ద్వారా ఉపా ధ్గల్పనకు ధ్రువపత్రాలు అంద జ్గొస్తారన్నారు. అసక్తి గల యువత నవంబర్ 8వ తేదీలోగా మహ బూబ్‌నగర్‌లోని పాత డీఈవో కార్యాలయంలో దర ఖాస్తు చేసుకోవాలని కోరారు.

సీతాఫలం గుజ్జు తయారీపై శిక్షణ

నవా బ్‌పేట, సెప్టెంబర్ 28 : సీతా ఫలం గుజ్జు తయారీపై శనివారం మండల కేంద్రంలో శిక్షణా కార్యక్రమం నిర్వ హించారు. పాలమూరు ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, నవాబ్‌పేట మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఈసీ సభ్యులు, వీవో ఏకు సీతా ఫలం గుజ్జు తయారీపై శిక్షణ ఇచ్చారు. అదనపు డీఆర్‌డీవో భోజప్ప, సెర్ప్ ప్రాజెక్టు మేనేజర్ ఉమాపతి, బెనీషా సీఈవో వినిరుధ్, దామోదర్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, సెప్టెంబర్ 28 : మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి నీటి సర ఫా అయ్యేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సంబం ధిత అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో మిషన్ భగీరథ పైపులైన్ లీకేజీ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. జాతీయ రహదారి పక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్ ఉన్నందునా తర చూ చేపట్టే పనుల వల్ల పైప్‌లైన్ లీకేజీ అవుతున్నట్లు తెలిపారు. పైపులైన్ డ్యామేజీ కాకుండా వేరే లైన్ వేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

మక్తల్, సెప్టెంబర్ 28 : దసరా నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు శనివారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అందజేశారు. ఈ నెల 3వ తేదీ నుంచి 12వ వరకు విశేష పూజలు ఉంటాయని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

మాగ నూరు/కృష్ణ, సెప్టెంబర్ 28 : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై మనన్, కృష్ణ ఎస్సై నవీద్ అన్నారు. మాగ నూరు, కృష్ణ మండలంలోని విద్యాసంస్థల్లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపా ధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ కెనరా బేంక Canara Bank
సిండికేట్ సిన్‌డికేట్ Syndicate
రికవరీ విభాగము, రీజనల్ ఆఫీస్-రంగారెడ్డి, మొదటి అంతస్తు, అంతి ర్యాలిటీ ఎదురుగా, నారాయణగూడ, హైదరాబాద్-500029
బంగారు ఆభరణముల వేలం ప్రకటన
ఈ క్రింద పేర్కొనబడిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు ఆభరణములను తాకట్టుపెట్టి ఋణము పొందినారు. అట్టి ఋణము నిర్ణీత గడువులో చెల్లించనందున వారికి మా పర్వ నామేదు చేయబడిన విధానాలకు నోటీసులు పంపించబడినది. అయినను ఎటువంటి స్పందన లేనందున వేలం చేయుటకు నిర్ణయించబడినది. సదరు బంగారు ఆభరణములను ఎళ్ళవ ఎలా ఉన్నది అలాగే అనే ప్రతిపదికపై తేది. 07.10.2024 సోమవారం సా॥ 04:00 గం॥లకు శాఖ ఆవరణలో వేలము నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు వేలమునందు పాల్గొనగలరు.

శాఖ పేరు	అకౌంట్ నం.	ఋణగ్రహీత పేరు	లోన్ తేది.
ఆదిభట్ల 9490763463	180145561137	మహమ్మద్ అష్రఫుల్, తండ్రి ఎ. భరత్, ఇంటి నం.13 174 8, వెంకటేశ్వర్ కాలనీ, బాచేపల్లి, ఆదిభట్ల, మహబూబ్‌నగర్, తెలంగాణ-509301	23-01-2023
ఆదిభట్ల 9490763463	180205468598	మహమ్మద్ అష్రఫుల్, తండ్రి ఎ. భరత్, ఇంట